

నివాళులర్పిస్తున్న ఎంపీ మాలోత్ కవిత

కార్యకర్తలకు అండగా ఉంటాం

మృతుల కుటుంబాలకు ఎంపీ కవిత పరామర్శ

కేసముద్రం/గంగారం, మార్చి 27: ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన గట్టు గట్టయ్య భార్య సరోజన, చెవుగాని వీరస్వామి తండ్రి చెవుగాని నర్సయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, ఖాసీం, వీరన్న, కైలాసం, దేవేందర్, రాములు, శ్రీను, జగన్, శ్రీశైలం, దర్గయ్య, లక్ష్మయ్య ఉన్నారు. గంగారం మండలంలోని కోమట్లగూడెం, దుబ్బగూడెం గ్రామాల్లో ఇటీవల పార్టీ కార్యకర్తలు మృతి చెందగా కుటుంబ సభ్యులను ఎంపీ కవిత పరామర్శించారు. జనగాం నారాయణ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్జీతో గెలిపించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో గెలిచిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతుల కోసం ఎన్నో పథకాలు తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం శ్రీ కోదండరామాలయాన్ని దర్శించుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ పాల్గొన్నారు.

వాటర్ కూలర్ అందజేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్

నాలుగు వాటర్ కూలర్లు అందజేత

గార్ల, మార్చి 27: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ రూ.80వేల విలువైన నాలుగు తాగునీటి కూలర్లను బుధవారం అందజేశారు. ఒక్కొక్కటి 40వేల లీటర్ల సామర్థ్యం కలిగి ఉన్నవి పోలీస్‌స్టేషన్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయం, ఎస్బీఐ బ్యాంక్‌కు అందించారు. త్వరలో నెహ్రూసెంటర్, గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల్లోనూ వాటర్ కూలర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేశ్, గంగావత్ అరుణ్‌కుమార్, సక్రునాయక్, సంపత్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పాసినేని నాగమణి**, W/o : **యాకయ్య, వయస్సు** : 35సం॥లు, **వృత్తి**:గృహిణి, **నివాసం**:పాతర్లపాడు గ్రామం, తిరుమపాలయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర ఆభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద మాపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయితీ అబ్బాయిపాలెం , మండలం మండల పరిషత్తు మరిపెడ, రెవిన్యూ జిల్లా, మహబూబాబాద్ జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల అబ్బాయిపాలెం రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 289/A/ఆ (పాత సర్వే నెం. 289/A) మింజుమలే, **డాక్యుమెంట్ నెం. 1825/2021**, ప్లాట్ నెం. 95లోని ఖాళీ స్థలము విస్తీర్ణము : 133.33 చ॥గ॥ లు సమము 111.48 చ॥మీ॥ సదరు స్థలములోని ఎలాంటి నిర్మాణములు లేని స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం. 106, **పడమర** : 25 ఫీట్ వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం. 96, **దక్షిణం** : ప్లాట్ నెం.94.

జి.హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.

NTW-321500

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-323227

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

భారీగా పేలుడు పదార్థాలు పట్టివేత

- జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్స్ స్వాధీనం
- ఇద్దరు నిందితుల అరెస్ట్, ఒకరు పరారీ
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కేకన్

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : అక్రమంగా తరలిస్తున్న పేలుడు పదార్థాలను పోలీసులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. బుధవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వెల్లడించారు. మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా వీరారం క్రాస్‌రోడ్డు వద్ద జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జయదేవుపేటకు చెందిన కస్తూరికుమార్, కస్తూరి సారయ్య, మానుకోట జిల్లా మరిపెడ మండలం, దంటకుంటతండాకు చెందిన బదావత్ కిశోర్ బొలెరోలో పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. బొలెరోను పట్టుకొని తనిఖీ చేయగా 12 బాక్సుల్లో జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్ ఉన్నాయి. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్‌పేటలో వెంకటరమణ ఎంటర్ ప్రైజెస్‌పై లైసెన్స్ ఉందని, నిర్ణీత పరిధిలో పేలుడు పదార్థాలను అమ్ముకోవాల్సి ఉండగా డబ్బు సంపాదన కోసం అక్రమంగా పేలుడు పదార్థాలు తరలిస్తున్నారు. నిందితులు కస్తూరి కుమార్, బాదావత్ కిశోర్‌ను అరెస్ట్ చేశామని, కస్తూరి సారయ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు. బొలెరో, 20 బాక్స్‌ల జిలెటిన్ స్టిక్స్, పవర్ బూస్టులు, 50 ఎల్క్ట్రానిక్స్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఏఎస్పీ చెన్నయ్య డీఎస్పీలు, మరిపెడ ఎస్సై తాహెర్ బాబా, సిబ్బంది క్రాంతి కుమార్, వెంకన్నను ఎస్పీ అభినందించారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

కేసముద్రం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ కేంద్రం వద్ద ఉన్న రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, నిందితుల అరెస్ట్‌ను చూపుతున్న ఎస్పీ, సిబ్బంది

సమీక్షిస్తున్న ఏపీడీ శాంతకుమారి, అధికారులు

ఉపాధి పనుల సామాజిక తనిఖీ

తొర్రూరు, మార్చి 27: మండలంలోని 29 గ్రామాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులుగా చేస్తున్న ప్రజా వేదికలో గ్రామాల్లో అవకతవకలపై సమీక్ష చేశారు. ఈజీఎస్ సిబ్బంది ఉపాధిహామీ పనుల నివేదికలను సమర్పించగా అధికారుల పరిశీలనలో రూ.7లక్షల మేర అవకతవకలను గుర్తించి నిధులు రికవరీకి ఆదేశించినట్లు సమాచారం. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్లు జాబ్‌కార్డులు, రికార్డులను కొన్ని చోట్ల సక్రమంగా నిర్వహించకపోవడం, పనులు చేసిన కూలీల సంతకాలను మస్టర్లలో తప్పుగా నమోదు చేయడం వంటివి గుర్తించారు. డీఆర్‌డీవో ఏపీడీ శాంతకుమారి, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏపీవోలు పార్థసారథి, మధు, సిబ్బంది రాజు, నర్సయ్య పాల్గొన్నారు.

నీటి శుద్ధీకరణ కేంద్రం ప్రారంభం

కొత్తగూడ, మార్చి 27: నర్సంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొదుమురు శైలజ జ్ఞాపకార్థం మండలంలోని మోకాళ్లపల్లిలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ప్రారంభించారు. డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ శరత్‌బాబు, కోటేశ్వర్‌రావు, రోటరీక్లబ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంజ రాజన్నకు ఘన నివాళి

కొత్తగూడ మండలంలోని మోకాళ్లపల్లిలో క్రామేడ్ ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజ రాజన్న 19వ వర్ధంతి జరిగింది. గ్రామంలోని ఆయన స్తూపం వద్ద మంత్రి సీతక్క, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసీ విప్లవ సాయుధ వీరుడు కుంజ రాజన్న అన్నారు. ఆదివాసీ హక్కులు, ఆదివాసీ అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ఆదివాసీ ఉద్యమనాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కవులు, కళాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

మహిళలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : మహిళలు సమస్యలను ధై ర్యంగా ఎదుర్కోవాలని షీ టీమ్ ఎస్సై సునంద సూచించారు. బుధవారం మండలంలోని జమాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు షీ టీమ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళలు ఆపద సమయంలో 100 డయల్ చేయాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వస్తే షీ టీమ్స్‌ను సంప్రదించాలన్నారు. మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై తెలుకోవాలన్నారు. కంప్లైట్ చేయాలంటే 8712656935 నంబర్‌కు వాట్స్ పంపాలని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఏఎస్సై ఆనందం, సిబ్బంది ఆనందం, పార్వతి పాల్గొన్నారు.

వేర్వేరుగా ఉరేసుకొని ఇద్దరి ఆత్మహత్య

డోర్నకల్, మార్చి 27: వేర్వేరుచోట్ల ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఎస్సైలు తిరుపతి, సంతోశ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. వెన్నా రం గ్రామానికి చెందిన బీ.నాగేశ్వరరావు (35) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్తాపం చెంది మంగళవారం అర్ధరాత్రి ఇంటి ముందు రేకుల షెడ్డుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారు డు ఉన్నారు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మోదుగుగడ్డ తండాలో సీరోలు మండలం మోదుగుగడ్డ తండాకు చెందిన గుగులోత్ రాజేశ్వరి(33) బోర్‌వెల్స్ విషయంలో భర్తతో గొడవ జరిగింది. క్షణికావేశంలో మంగళవారం రాత్రి 7గంటల సమయంలో ఇం ట్లో ఫ్యాన్ రాడ్డుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలికి భర్త, ఇద్దరు కు మార్తెలు ఉన్నారు. మృతురాలి తల్లి బీ లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాఖాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి

ఎమ్మెల్యే కనకయ్య, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్

గార్ల, మార్చి 27: గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.15కోట్ల నిధులతో మండలంలోని రాంపురం వద్ద పాఖాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని ఇల్లెందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సారెస్పీ, పాఖాలచెరువు నీటిపై సంబంధిత డీఈ, ఎస్ఈలతో మాట్లాడి డోర్నకల్ బ్రిడ్జి వరకు నింపుతామన్నారు. మండల నాయకులు వడ్లమూడి దుర్గాప్రసాద్, గుండా వెంకట్‌రెడ్డి, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, భూక్య నాగేశ్వర్‌రావు, జడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, సంసద్‌బేగం, ఎంపీపీ బట్టు నాగరాజు, మాలోత్ వెంకట్‌లాల్ పాల్గొన్నారు.

గార్ల సీహెచ్‌సీ తనిఖీ..

గార్ల సీహెచ్‌సీని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం తనిఖీ చేశారు. 30 పడకల దవాఖానలో నలుగురు డాక్టర్లు ఉండగా, అందులో ఒక్కరు పర్మనెంట్, డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్న మిగతా ముగ్గురు ఈ నెల 30న తిరిగి తమ స్థానాలకు వెళ్లిపోతున్నట్లు స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నారు. కలెక్టర్‌తో మాట్లాడి డాక్టర్ల నియామకానికి కృషి చేస్తానని చెప్పారు. మహబూబాబాద్ దవాఖాన సూపరింటెండెంట్ వెంకట్రాములుతో మాట్లాడారు. గార్ల దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రమేశ్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, డాక్టర్ అర్జున్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కనకయ్య, బలరాం నాయక్

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

రెడ్యానాయక్ పరామర్శ

డోర్నకల్, మార్చి 27: అమ్మపాలెంకు చెందిన వల్లభనేని సీతారామయ్య(80) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన బంధం కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెరుమాండ్ల సంకీసకు చెందిన వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి కంటి ఆపరేషన్ చేయించుకోగా పరామర్శించారు. వార్డు కౌన్సిలర్ బోరగళ్ల శరత్ బాబు, మాజీ సర్పంచ్ గమ్మి రాజు, మాజీ ఎంపీటీసీ సోలేటి కృష్ణమూర్తి, తేజావత్ రాజునాయక్, కోర్ని సంతోష్, జమాల్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

శంకర్‌నాయక్ ..

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : మానుకోట పట్టణానికి చెందిన పీఆర్టీయూ జిల్లా అధ్యక్షు డు సంకాబద్రినారాయణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి మృతుడి చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దుర్గేశ్, వెంకటరెడ్డి, హల్యానాయక్, రాంజీనాయక్ పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

డోర్నకల్, మార్చి 27: వెన్నారంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు 93వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రగతిశీల సంఘం, పీడీఎస్‌యూ, ఏఐకేఎంఎస్, న్యూడెమోక్రసీపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాగడాల ప్రదర్శన నిర్వహించారు. న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లింగ య్య, ఎస్‌కే బాబన్న, సబ్ డివిజన్ స హాయ కార్యదర్శి పాపన్న పాల్గొన్నారు

పన్ను కట్టకుంటే ఆస్తులు జప్తు చేస్తాం

తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

తొర్రూరు, మార్చి 27: ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. బుధవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆస్తి పన్నుల వసూలుపై రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన బకాయిలను వసూలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలో పేరుకుపోయిన బకాయిలు ఉన్నాయని, రేపటి నుంచి వారి ఆస్తులను జప్తు చేయనున్నట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి గా ను ఆస్తి పన్ను బకాయిదారులకు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో ఆస్తులు జప్తు చేయనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్‌శాఖ ఆస్తి పన్నుపై 90శాతం మినహాయింపు ఇస్తున్నందున బకాయిదారులు ఉపయోగించుకోవాలన్నారు. మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి పాల్గొన్నారు.

సీజ్ చేసిన మద్యం తరలింపుపై

ఎక్సైజ్ అధికారుల విచారణ

తొర్రూరు, మార్చి 27: సీజ్ చేసిన మద్యాన్ని తొర్రూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి విక్రయించేందుకు తరలించారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బుధవారం ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల విచారణ మొదలుపెట్టారు. ఎన్నికల సమయంలో పలు బెల్ట్‌షాపుల్లో సీజ్ చేసిన మద్యాన్ని స్టేషన్‌లో భద్రపరిచారు. గడువు దాటిన మద్యాన్ని ధ్వంసం చేయాలని ఇటీవల వచ్చిన ఉన్నతాధికారు ల ఆదేశాలను అడ్డుపెట్టుకుని ఎక్సైజ్ ఎస్సై రవళిరెడ్డి సోమవారం రాత్రి ఆటోలో విస్కీ, బీర్ల కాటన్లను స్థానిక వైన్ షాపులో విక్రయించేందుకు పంపారని మీడియాలో వార్తలు వచ్చాయి. దీంతో ఎక్సైజ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందంలోని సివిల్ డీఎస్పీ తిరుపతి యాదవ్ నేతృత్వంలోని అధికారుల బృందంతోపాటు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు బుధవారం తొర్రూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ చేరుకుని ఎస్సై రవళిరెడ్డితోపాటు సిబ్బందిని విచారించారు. ఆటోలో మద్యం ఎక్కడికి తరలించారు? ఏ షాపులో విక్రయించారు? అనే అంశంపై ఆటోడ్రైవర్‌ను పిలిపించి విచారణ చేపట్టడంతోపాటు గతంలో సీజ్ చేసిన మద్యం నిల్వల వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. బుధవారం రాత్రి 8గంటల వరకు కూడా విచారణ కొనసాగిస్తున్న అధికారులు వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. పూర్తి విచారణ తర్వాతే నివేదికను వెల్లడిస్తామని చెబుతున్నారు. విశ్వనీయ సమాచారం ప్రకారం.. ఎనిమిది కాటన్ల బీర్లను స్థానిక వైన్స్‌కు తరలించారని విచారణలో తేలినట్లు తెలిసింది. వీటిలో మూడు బాక్స్‌లు గడువు ముగిసినవిగా గుర్తించినట్లు సమాచారం. మొత్తానికి ఈ మద్యం విలువ సుమారు రూ.15వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

హరీశ్‌రావును కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



మాజీ మంత్రితో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ గుగులోత్ భీమానాయక్ అన్నారు. బుధవారం ఎల్ హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాన క్‌రాంగూడలో మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లంబాడీలకు అధిక ప్రాధాన్యం కల్పించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి లంబాడీలను పట్టించుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు గౌరవం ఇవ్వకుంటే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సురేశ్‌నాయక్, గోపీ, శివవర్మ, మంగిలాల్, రాందాస్, వీరన్న, విజయ్ పాల్గొన్నారు.

వెంకన్నకు సేవాలాల్ సేన శుభాకాంక్షలు

వెంకన్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మార్నేని వెంకన్నను బుధవారం తన నివాసంలో సేవాలాల్ సేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీ వెంకన్న, జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్‌నాయక్, రాంబాబు, సురేశ్, నరేందర్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో పౌర సేవలు

జిల్లా ప్రధాన జడ్జి చంద్రశేఖరప్రసాద్

మహబూబాబాద్ రూరల్, మార్చి 27: సామాన్యులందరికీ పౌరసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ-సేవ కేంద్రాలు ఎంతగానే ఉపయోగపడతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కోర్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ-సేవా కేంద్రాన్ని వర్చువల్ విధానంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ ఈ-సేవా కేంద్రాల ద్వారా కేసు స్థితిగతులు, కేసుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సర్టిఫై కాపీలను పొందవచ్చన్నారు. ఈ కేంద్రం ద్వారా అత్యంత పేదలకు 12రకాల సేవలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పీటిషన్లకు సంబంధించిన స్కానింగ్, సంతకాలు, సీఐఎస్‌లో దాఖలు, ఫైలింగ్ నంబర్లు, సెలవులపై ఉన్న న్యాయవాదుల వివరాలు, విచారణ సమాచారం ఉంటుందని వివరించారు. చిన్న నేరాలకు సంబంధించిన చలాన్లు చెల్లింపు వంటివి అందుబాటులో ఉంటాయన్నారు. సీనియర్ జడ్జి సురేశ్, ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి మౌనిక, అదనపు జూనియర్ సివిల్ తిరుపతి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ప్రభుత్వ న్యాయవాది వెంకటయ్య, పీపీ వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు రవి కుమార్, నగేష్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ఈ-సేవా కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించడాన్ని తిలకిస్తున్న జడ్జి చంద్రశేఖరప్రసాద్

ప్రాథమిక స్థాయిలో టీచర్ల పాత్ర కీలకం : డీఈవో

మహబూబాబాద్ రూరల్, మార్చి 27: ప్రాథమికస్థాయిలో టీచర్ల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ రామారావు అన్నారు. బుధవారం మండల శివారులోని గుండ్లబోడు తండా ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్, సైన్స్‌పై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచాలన్నారు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయులు నవత, మౌనిక పాల్గొన్నారు.

పాఠశాల రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

కత్తితో ఒకరిపై దాడి

కాజీపేట, మార్చి 27 : కాజీపేట పట్టణానికి చెందిన వ్యక్తిపై కత్తితో దాడి చేసిన నిందితుడిపై బుధవారం రాత్రి కేసు నమోదైంది. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్